
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 30-6-2026 www.prajajyothinews.com పేజీలు : 8



నల్గొండ, జూన్ 29 :
ఖరీఫ్ సీజన్‌కు రైతు భరోసా పెట్టుబడి సాయం అందించడానికి ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఈనెల 30న ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో జరిగే సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వానాకాలం సీజన్ సంబంధించి రైతు భరోసా నిధులను రైతు ఖాతాల్లో జమ చేయడానికి నిర్ణయించారు. యాసంగి సీజన్‌లో రెండు ఎకరాలకే భరోసా సాయానికి బ్రేక్ వేశారు. యాసంగి సీజన్ ముగిసిపోగా ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతు ఖాతాల్లో ఎకరానికి ఆరు వేల రూపాయల చొప్పున ఒకే విడతలో జమ చేయనున్నట్లు తెలుస్తోంది. రాజన్నసిరిసిల్ల జిల్లావ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం పెట్టుబడి సాయం ఎన్ని ఎకరాల వరకు ఇవ్వబోతుంది అనే సందేహం కూడా రైతుల్లో నెలకొంది. రైతు భరోసా పథకంలో స్వల్ప మార్పులు ఉంటాయని ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. రైతులకు ఉన్న భూమి మొత్తానికి రైతు భరోసా ఇస్తారా.. లేక కటాఫ్ పెడతారా అనే సందిగ్ధం ఏర్పడింది. ఏడున్నర ఎకరాల వరకు మాత్రమే రైతు భరోసా ఇస్తారన్న చర్చ కూడా ఉంది. చిన్న, సన్నకారు రైతులకు మాత్రం పూర్తిస్థాయిలోనే రైతు భరోసా అందుతుందన్న లక్ష్యంతో ప్రభుత్వం ఉంది.



# రైతు భరోసాపై ఆశలు

- ఈనెల 30న రైతు ఖాతాల్లోకి పెట్టుబడి సాయం
- జులై 5 తేదీవరకు దరఖాస్తులకు కొత్త పట్టాదారులకు అవకాశం
- ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం



## దళిత వార్డు అని చిన్న చూపా చైర్మన్ గారు

3

కాంగ్రెస్ పార్టీ వార్డు అని నిధులు పెట్టడం లేదా
మా దళిత వార్డు అభివృద్ధిపై నిర్లక్ష్యం ఎందుకు
కౌన్సిలర్ బర్రె పూజిత - జహంగీర్

## నిబధనలు ఉల్లంఘిస్తే.. ఉపేక్షించేది లేదు..

- జిలా వైదాధికారి రాహుల్
- మిరాలగూడ ప్రైవేట్ ఆసతులపై జిలా వైదాధికారి,బద ఆకసిక తనిఖీలు
- 30 ఆసుపతులకు షోకాజు నోటీసులు
- నిబధనలకు విరుదగా సెలారలో నడుసున 2 డయాగసిక్ సెటర్ లు సీజ్



మిరాలగూడ, జూన్ 29,( పజాజోతి ): నిబధనలు ఉలంఘిచే ఆసుపతులు, డయాగసిక్ సెటర్ లపై కఠిన చరలు తపవని జిలా వైద ఆరోగశాఖ అధికారి డాకర్ రాహుల్ హెచరిచారు. సోమవార నలొడ జిలా

మిగతా 2లో...

## కబ్జాకు గురైన మున్సిపల్ పారు సలాన్ని కాపాడండి

-కౌనిలర్ జాలిగ విఘేష్

మిగతా 2లో...



## దళిత వార్డు అని చిన్న చూపా చైర్మన్ గారు

**కాంగ్రెస్ పార్టీ వార్డు అని నిధులు పెట్టడం లేదా**
**మా దళిత వార్డు అభివృద్ధిపై నిర్లక్ష్యం ఎందుకు**
**కౌన్సిలర్ బర్రె పూజిత - జహంగీర్**



**భువనగిరి,జూన్ 29(ప్రజాజ్యోతి):** భువనగిరి మున్సిపల్ పరిధిలోని 23వ వార్డు,అభివృద్ధిని,పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత – జహంగీర్ ఆవేదన వ్యక్తం చేశారు.మొదటి కౌన్సిల్ సమావేశంలోనే ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి కౌన్సిల్లో పెట్టమని ఎండార్స్ చేసిన, మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లిన బాబు జగ్జీవన్ రామ్ భవన్ మరమ్మతులు,అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరినా,ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆమె విమర్శించారు.అదేవిధంగా,23వ వార్డులోని స్థలంలో,ఓంకార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ఏర్పాటు చేసే వినాయక మండపానికి శాశ్వత,భవనం నిర్మాణం కోసం ఎమ్మెల్యే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని,అయితే ఆ ప్రతిపాదనను,ఇప్పటి వరకు కౌన్సిల్లో ప్రవేశపెట్టకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రతి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక ఓట్లు అందించిన ఈ వార్డుకు నాలుగు,నెలలు గడిచినా ఒక్క రూపాయి అభివృద్ధి నిధులు కూడా కేటాయించ చకపోవడం,ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేస్తోందన్నారు. ప్రజల తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు రెండు బోర్వెల్,ఫిల్లింగ్ పనులు చేపట్టాలని చైర్మన్, కమిషనర్,ఇంజనీరింగ్ అధికారులను పలుమార్లు కోరినా స్పందన లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కౌన్సిల్ ఆమోదం కోసం ప్రతిపా దించిన బిల్లులు కోట్ల రూపాయల ప్రజాధనం ఏ విధంగా వృధా అవుతుందో కాంట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చి కమిషన్లు,పొందాలని తాపత్రయం తప్ప వార్డుల అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు,అధికారులు స్పందించి 23వ వార్డు అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి పెండింగ్లో,ఉన్న పనులను వెంటనే ప్రారంభించాలని కౌన్సిలర్ బర్రె పూజిత – జహంగీర్ డిమాండ్ చేశారు.

## యూరియా బుకింగ్‌కు సిగ్నల్ కష్టాలు.. వాటర్ ట్యాంక్ ఎక్కిన రైతులు

**మునగాల, జూన్ 29 ( ప్రజా జ్యోతి ):** మునగాల మండలంలోని ఈదులవాగు తండా గ్రామంలో యూరియా బుక్ చేసుకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యూరియా బుకింగ్ కోసం ఆన్‌లైన్ నమోదు తప్పనిసరి కావడంతో, గ్రామంలో సరైన మొబైల్ నెట్‌వర్క్ అందుబాటులో లేక రైతులు వాటర్ ట్యాంక్‌పైకి ఎక్కి ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో నెట్‌వర్క్ సమస్య కారణంగా నేలపై ఉండి ఆన్‌లైన్ బుకింగ్ చేయడం సాధ్యం కాకపోవడంతో, కొంతమంది రైతులు ప్రాణాలను పణంగా పెట్టి ఎత్తైన వాటర్ ట్యాంక్‌పైకి ఎక్కి మొబైల్ సిగ్నల్ కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. యూరియా సకాలంలో అందకపోతే పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని, అందువల్ల తప్పనిసరి పరిస్థితుల్లో ఇలా చేయాల్సి వస్తోందని రైతులు వాపోయారు.సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో నెట్‌వర్క్ సమస్యను పరిష్కరించడంతో పాటు యూరియా బుకింగ్ ప్రక్రియను సులభతరం చేయాలని రైతులు కోరుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ సేవలు అందుబాటులోకి వచ్చినప్పటికీ, నెట్‌వర్క్ సౌకర్యాల లేమి రైతులకు ఇబ్బందులు కలిగిస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.



## ఫణిగిరి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం


**- గ్రామాభివృద్ధికి మౌలిక సదుపాయాలే పునాది - సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి**



**నాగారం జూన్ 29 ప్రజా జ్యోతి:** నాగారం మండలంలోని ఫణిగిరి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే గ్రామ పంచాయతీ లక్ష్యమని అన్నారు. మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు.సీసీ రోడ్డు నిర్మాణంతో వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు తొలగిపోతాయని, రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్, ఉప సర్పంచ్ భాను ప్రకాష్ యాదవ్, వార్డ్ మెంబర్స్, కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ్ రెడ్డి పానుగంటి నరసింహారెడ్డి, నాతి వీరమల్లు, వెంకట్ రెడ్డి, బత్తుల కరుణాకర్, జంపాల రవి, గట్టు సత్తయ్య, యాట భాస్కర్, నరేష్, కల్లెట్లపల్లి రమేష్, లింగయ్య, ప్రకాష్, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు. పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ రెవెన్యూ పరిధిలో భూ అక్రమాల బాగోతం

**– చనిపోయిన వ్యక్తి పేరిట డబుల్ మ్యుటేషన్లు- అధికారుల నిర్లక్ష్యంపై రెవెన్యూ మంత్రికి బాధితుడి ఫిర్యాదు**




**కోదాడ రూరల్, జూన్ 29 (ప్రజాజ్యోతి):** కోదాడ మండల రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 615 మరియు 616 లలో గల పట్టా భూముల్లో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయంటూ కోదాడ టౌన్ శ్రీరంగాపురం పరిధికి చెందిన పల్లా సీతారామాంజనేయులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గతంలో స్థానిక అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా న్యాయం జరగకపోవడంతో, బాధితుడు నేరుగా రాష్ట్ర మంత్రిని ఆశ్రయించి తనకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారులు సదరు వ్యవహారంపై తక్షణ విచారణ జరిపి నివేదిక సమర్పించాలని స్థానిక ఆర్డీఓ, తహశీల్దార్లను ఆదేశించారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. కోదాడ గ్రామ రెవెన్యూ లిమిట్స్ లోని సర్వే నంబర్ 615, 616 లలో వారి పూర్వీకులకు చెందిన వ్యవసాయ భూములు కలవు. వీటిపై బాధితుడి తండ్రి సైదయ్య పూర్తి వైకల్యంతో మంచానికే పరిమితమైన తరుణంలో, స్థానిక రెవెన్యూ అధికారులు రికార్డులను తారుమారు చేశారు. 2018 లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం తమకు వర్తించకపోవడంతో విచారించగా, సదరు భూములు ఇతరుల పేరిట అక్రమంగా నమోదైనట్లు వెలుగులోకి వచ్చింది. అప్పట్లోనే బాధితుడి తండ్రి తహశీల్దార్, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగి విచారణ జరిపించగా, కోదాడ మండల సర్వేయర్ మరియు విలేజ్ రెవెన్యూ అధికారులు స్థల పరిశీలన చేసి రికార్డుల అమలులో లోపాలున్నట్లు వాస్తవ నివేదికను అందించారు. అయినప్పటికీ ఆర్డీఓ పరిధిలో అప్పీల్ పెండింగ్ లో ఉంచి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో, బాధితుడి తండ్రి పట్టా అమలు కాకుండానే 12/09/2020 న కన్నుమూశారు.సీతారామాంజనేయులు ధరణి పోర్టల్ ద్వారా ఎల్ఎం నెం. 2100021615 ద్వారా దరఖాస్తు చేసుకోగా ఎలాంటి విచారణ లేకుండానే రిజెక్ట్ చేశారు. కాగా, సర్వే నంబర్ 616 లో విస్తీర్ణం ఎ. 2-31 కుంటలలో ఎటువంటి ఆదేశాలు లేకుండానే అన్యాయంగా ఎ. 2-00 లగా చిత్తలూరి చందర్ రావు గారి పేరుతో 2007-08 పహణీలో నమోదు చేశారు. వాస్తవానికి సదరు భూమిని తాము ఎవరికీ విక్రయించలేదని బాధితుడు స్పష్టం చేశారు. అలాగే సర్వే నంబర్ 616 లో వనపర్తి ధనమ్మ పేరిట 0-09 కుంటలు, పల్లా యశోదమ్మ పేరిట 0-25 కుంటల భూమి అదనంగా నమోదైనట్లు రికార్డులు చెబుతున్నాయి. ఈ విషయాన్ని ధరణి దరఖాస్తుల ద్వారా తహశీల్దార్ పరిశీలనకు పంపగా, స్థానిక అధికారులు వారం రోజుల వ్యవధిలోనే ఒకసారి భూమి ఫ్యామిలీ వివాదంలో ఉందని, మరోసారి ఎల్ఆర్ యూపీ లో అన్ సైన్డ్ గా ఉందని సాకులు చెబుతూ ఉద్దేశపూర్వకంగా తిరస్కరించారని బాధితుడు ఆరోపించారు. అంతటితో ఆగకుండా, సుమారు 30 సంవత్సరాల క్రితమే చనిపోయిన ఒక వ్యక్తి యొక్క పట్టా నంబర్ ను ప్రస్తుతం ఉనికిలో లేని అధిక విస్తీర్ణం ఆసరాగా చేసుకుని, పెండింగ్ మ్యుటేషన్ పేరిట గతంలో మ్యుటేషన్ అయిన విస్తీర్ణానికి రెండవసారి మ్యుటేషన్ చేసి రికార్డులు సృష్టించారని, సదరు ఉనికిలో లేని భూమిపై అక్రమంగా రైతుబంధు రైతు భరోసా నిధులు పొందుతూ ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.?ఈ అక్రమాలపై బాధితుడు గత మే నెలలో 'ప్రజావాణి' మరియు జిల్లా కలెక్టర్ లకు ఫిర్యాదు చేయగా, కలెక్టర్ కార్యాలయం నుండి లేటర్ నెం. ఈ3/1957/2026 ద్వారా కోదాడ రెవెన్యూ డివిజనల్ అధికారి కి తగిన విచారణ జరపాలని ఆదేశాలు జారీ అయ్యాయి. అయినప్పటికీ స్థానిక అధికారులు విచారణ జరపకుండా కాలయాపన చేస్తున్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.బాధితుడు సీతారామాంజనేయులు అందించిన సమగ్ర ఆధారాలను పరిశీలించిన మీదట, ఈ భూ అక్రమాలకు కారణమైన బాధ్యులపై క్రిమినల్ మరియు శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమంగా పొందిన రైతుబంధు నిధులను రికవరీ చేయాలని, తమ పూర్వీకుల భూమిని తమ పేరిట రెవెన్యూ రికార్డులలో నమోదు చేసి న్యాయం చేయాలని బాధితుడు కోరారు. ఈ మేరకు ఉన్నతాధికారులు స్పందిస్తూ, విచారణలో జాప్యం చేయకుండా తక్షణమే నివేదిక ఇవ్వాలని కోదాడ ఆర్డీఓ కు గట్టి ఆదేశాలు జారీ చేయడంతో త్వరలోనే ఈ భూ కుంభకోణంపై పూర్తి స్థాయి నిజాలు బయటకు వస్తాయని రెవెన్యూ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

# ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలి

**-పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించాలి-సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి**

**నార్కట్ పల్లి, జూన్ 29 ( ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలో జి.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్లో జిట్టా నాగేష్ అధ్యక్షతన జరిగిన సీపీఎం పార్టీ నార్కట్ పల్లి, చిట్యాల, కట్టశీగూరు మండలాల సంయుక్త మండల కమిటీ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి గారు హాజరై మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యా వ్యవస్థలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు సంక్షేమ హాస్టల్ లు గురుకుల హాస్టల్స్ పూర్తిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నారని జిల్లా వ్యాప్తంగా 358 పాఠశాలలు 621 ప్రైమరీ స్కూల్ లు ఉన్నాయి. కానీ ఇప్పటి వరకు స్కూల్స్ ప్రారంభమయి 15 రోజులు గడుస్తున్నా ఎక్కడ కూడా విద్యార్థులకి యూనిఫాం,గానీ పాఠ్య పుస్తకాలు గానీ హాస్టల్స్ కి దుప్పట్లు గానీ ఇవ్వలేదు ప్రజా ప్రతినిధుల అండతో పోస్టింగులు డిప్టేషన్ లతో టీచర్ ల కొరత ఉండి పోస్టింగ్స్ లేక 438 పాఠశాలలు మూత పడ్డాయని అందుబాటులో స్కూల్స్ లేక ప్రైవేట్ విద్యా సంస్థల్లో విద్యార్థుల్ని చేర్పి తల్లిదండ్రులు వేల రూపాయల ఫీజులు కట్టలేక ఎస్సీ,ఎస్టీ మైనారిటీ ల తల్లిదండ్రులు అప్పుల ఊబిలోకి వెళ్లి కుటుంబ భారంగా మారుతున్నారు. అర కొరగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో సంక్షేమ హాస్టల్స్ లో మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ,ఇంటిగ్రేటెడ్ స్కూల్ 9రకాల కిట్స్ తో గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వశీ విద్య వ్యవస్థ ను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని,ఇతర ప్రైవేట్ అద్దె భవనాల్లో ప్రభుత్వ గురుకులాలు అద్దె కు



నడుపుతూ... విద్యార్థులకు మెరుగైన వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్నారు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం తక్షణమే విద్యార్థులకు నోట్ బుక్లు పాఠ్య పుస్తకాలు సామగ్రి సమకూర్చాలని ఈ సందర్భంగా కోరారు.జిల్లా వ్యాప్తంగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రతీ గ్రామంలో స్కూల్స్ సంక్షేమ హాస్టల్ళ్ని క్షేత్ర స్థాయిలో మౌలిక వసతులు పర్యవేక్షించి ఆందోళనలు చేసి ప్రభుత్వం విద్యా వ్యవస్థ లను కాపాడుకుంటామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మండల కార్యదర్శిలు చింతపల్లి బయన్న, పెంజర్ల సైదులు, అల్లూరి శీను, చెరుకు పెద్దులు కుమ్మరి శంకర్ జాల యాదమ,కొప్పు శ్రావణ్,దండు రవి, కత్తుల లింగస్వామి,మురారి మోహన్ రామకృష్ణ,జలా ఆంజనేయులు, బొల్లెద్దు సైదులు, దండు నాగరాజు, శ్రీను, వెంకన్న, నన్నేసాబ్,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్‌పై కూలిన స్థంభం.. అధికారుల చొరవతో వెంటనే పునరుద్ధరణ

**మునగాల, జూన్ 29 ( ప్రజా జ్యోతి ):** మునగాల మండల కేంద్రంలో ఆదివారం రాత్రి వీచిన బలమైన గాలులు, దుమారాల ప్రభావంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ వీధులకు నీటి సరఫరా చేసే మోటర్లకు విద్యుత్ అందించే ట్రాన్స్‌ఫార్మర్ పక్కన ఉన్న విద్యుత్ స్థంభం విరిగి ట్రాన్స్‌ఫార్మర్‌పై పడింది. దీంతో ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతిని పనిచేయకుండా పోవడంతో గ్రామంలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడే పరిస్థితి నెలకొంది.ఈ విషయాన్ని గుర్తించిన గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ వెంటనే విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) దృష్టికి తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న ఏఈ తక్షణమే స్పందించి విద్యుత్ శాఖ సిబ్బందిని



సంఘటనా స్థలానికి పంపించారు. దెబ్బతిన్న స్థంభాన్ని తొలగించి, దాని స్థానంలో కొత్త విద్యుత్ స్థంభాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు.అధికారుల సత్వర చర్యలతో సమస్యను త్వరితగతిన పరిష్కరించి నీటి సరఫరా వ్యవస్థను పునరుద్ధరించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే స్పందించి చర్యలు తీసుకున్న గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, విద్యుత్ శాఖ ఏఈ, సిబ్బందిని స్థానికులు అభినందించారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు చూపిన చొరవ ప్రశంసనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు.

# తెలంగాణ స్టేట్ చిల్డ్రన్ పార్లమెంట్‌లో ఆత్మకూర్ విద్యార్థిని ప్రతిభ



**ఆత్మకూర్ (ఎం), జూన్ 29 (ప్రజా జ్యోతి):** తెలంగాణ స్టేట్ చిల్డ్రన్ పార్లమెంట్ కార్యక్రమంలో ఆత్మకూర్ మండలానికి చెందిన విద్యార్థిని రచ్చ సిరి పాల్గొని ప్రతిభ కనబరిచింది. నల్లగొండ జిల్లా నుండి పార్లమెంట్ కార్యక్రమానికి ఎంపికైన రచ్చ సిరి తన నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక బాధ్యతలపై తన ప్రతిభను చాటుకుంది.హైదరాబాద్‌లోని పబ్లిక్ గార్డెన్స్‌లో జూన్ 10, 11 తేదీలలో నిర్వహించిన కార్యక్రమంలో రచ్చ సిరి పాల్గొంది. ఈ సందర్భంగా విద్యార్థుల నైపుణ్యాలను గుర్తించి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి చేతుల మీదుగా రచ్చ సిరికి సర్టిఫికెట్ అందజేశారు.ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా విద్యార్థుల భాగస్వామ్యం, నాయకత్వ లక్షణాలు, సమాజ అభివృద్ధిలో వారి పాత్రపై అవగాహన కల్పించారు. రచ్చ సిరి ప్రతిభ పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని తమ ప్రతిభను వెలికితీయాలని సూచించారు.



CERTIFICATE
OF APPRECIATION
*This is to certify that*
**R. Siri**
from NALGONDA
has actively participated in the Telangana State Children Parliament held on 10th and 11th June, 2026 at the Jubilee Hall, Public Gardens, Hyderabad.
This certificate is awarded in appreciation for her leadership, participation and commitment towards democratic values and social responsibility.

# ఖమ్మం, హనుమకొండ బస్సు సర్వీసులను పునరుద్ధరించాలీ



**తుంగతుర్తి, జూన్ 29,(ప్రజా జ్యోతి):** తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రం నుండి గతంలో నడిచినటువంటి ఖమ్మం- హనుమకొండ బస్సులను పునరుద్ధరించి ప్రయాణికులకు రవాణా సౌకర్యం కల్పించాలని తుంగతుర్తి సర్పంచ్ మల్లెపాక సాయిబాబు సూర్యపేట డిపో మేనేజర్ సునీత ను కోరారు. ఈ మేరకు సోమవారం మేనేజర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.నియోజకవర్గ కేంద్రం నుండి వైద్య సేవల కోసం ఎక్కువగా ఖమ్మం, వరంగల్, హనుమకొండ వెళ్తుంటారు కాబట్టి ఈ రెండు బస్సులను పునరుద్ధరించాలని కోరారు.ు

# గ్రామ అభివృద్దే లక్ష్యం సర్పంచి వంగాల స్రవంతి



**చింతపల్లి జూన్ 29(ప్రజాజ్యోతి):** దేశానికి పట్టుకొమ్మలైన పల్లెలను అభివృద్ధి పథంలో నడిపేందుకు సర్పంచుకు కీలకపాత్ర పోషిస్తున్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నారు.అభివృద్ధిలో భాగంగా చింతపల్లి మండలం హోమంతాలపల్లి గ్రామపంచాయతీలో సోమవారం సర్పంచి వంగాల స్రవంతి గ్రామస్తులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటడంతో పాటు ఇంటింటికి హరితహారం మొక్కలను పంపిణీ చేశారు.అనంతరం గ్రామంలోని 10 లక్షల వ్యయంతో మహిళ సమైక్య భవనానికి భూమిపూజ చేశారు.గ్రామంలో దీర్ఘకాలికంగా పేరుకుపోయిన సమస్యలతో పాటు మౌలిక వసతులపై దృష్టి సాధిస్తామన్నారు.గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తేవాలని సర్పంచి వంగాల స్రవంతి రమేష్ గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వంగాల స్రవంతి రమేష్,ఉప సర్పంచి మంజుల, పాఠశాల ఉపాద్యాయులు,పంచాయతీ కార్యదర్శి ప్రియాంక,పలువురువార్డుసభ్యులు,ఫీల్డ్అసిస్టెంట్మహేందర్,గ్రామస్తుల ు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సంఘంలో పుట్టినరోజు వేడుకలు



**మునగాల, జూన్ 29( ప్రజా జ్యోతి):-** మునగాల మండల కేంద్రంలోని పెన్షనర్ల సంఘ భవనంలో జూన్ నెలలో పుట్టినరోజు జరుపుకున్న పెన్షనర్లకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. ఈ సందర్భంగా తులసమ్మ, గోపాల్ రెడ్డి, రామ్ రెడ్డి, ఖాజా మోహినుద్దీన్, సంజీవరావు తదితరులను సంఘ ప్రతినిధులు అభినందించి శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘ అధ్యక్షుడు అప్పారావు, కార్యదర్శి బుచ్చిరెడ్డి, కృష్ణయ్య, శ్రీనివాసరావు, ఓరుగంటి రవి, కార్యవర్గ సభ్యులు, ఇతర పెన్షనర్లు పాల్గొన్నారు. జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించి, జన్మదినం జరుపుకున్న వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇంటర్ విద్య అందేనా?

**మంచిర్యాల, జూన్ 25**

ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్య జిల్లాలోని మారుమూల గ్రామాల విద్యార్థులకు అందని ద్రాక్షగా మిగులుతోంది. విద్యా రంగానికి అ?ధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కొత్త కళాశాలలు ప్రారంభించడంలో పూర్తిగా విఫలమవుతోంది. ముఖ్యంగా కొత్తగా ఏర్పాటైన మండలాల్లో ఈ పరిస్థితి తీవ్రంగా ఉంది. జిల్లాలో మంచిర్యాల, బెల్లంపల్లి డివిజన్ల పరిధిలో 18 మండలాలు ఉన్నాయి. వీటితో పాటు ఒక కార్పొరేషన్, మరో ఆరు మున్సిపాలిటీలు ఉన్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే మంచిర్యాల విద్యారంగంలో ప్రముఖ స్థానం కలిగి ఉంది. ఉన్నత పాఠశాలలు, కాలేజీలు వందల సంఖ్యలో ఉండగా ప్రభుత్వ కళాశాలలు మాత్రం విద్యార్థులకు అందనంత దూరంలో ఉన్నాయి. ప్రైవేటు కళాశాలలు రకరకాల ఆఫర్లతో విద్యార్థులను ఆకర్షిస్తుండగా, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో కూడా ఊహించని విధంగా అడ్మిషనలు జరుగుతున్నాయి. అయితే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రభుత్వ కళాశాలలు అందుబాటులో లేకపోవడంతో విధిలేని పరిస్థితిలో విద్యార్థులు ప్రైవేటును ఆశ్రయిస్తున్నారు. ఈకారణం చేత ప్రైవేటులో ఇంటర్ విద్యను కొనాల్సిరావడంతో పోషకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లాలో మొత్తం 63 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వీటిలో 10 ప్రభుత్వ కళాశాలలు ఉండగా, బీసీ వెల్ఫేర్ కాలేజీలు, సోషల్ వెల్ఫేర్ కాలేజీలు, రెసిడెన్షియల్ కళాశాల, మైనార్టీ కాలేజీలు, మోడల్ స్కూల్ కాలేజీలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు 40 ఉన్నాయి. అలాగే ప్రైవేటు అన ఎయిడెడ్ కళాశాలలు మరో 13 ఉన్నాయి. వీటిలో 2025-2026 విద్యాసంవత్సరంలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలతోపాటు ఒకేషనల్ కోర్సులో రెండు సంవత్సరాలకు సంబంధించి 12వేల పైచిలుకు విద్యార్థులు విద్యను అభ్యసించారు. ప్రభుత్వ కళాశాలలో అన్ని అర్హతలున్న అధ్యాపకులు, ఇతర సౌకర్యాలు ఉన్నప్పటికీ ఇంత కాలం విద్యార్థులు ఆ వైపు మొగ్గు చూపలేదు. ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యకు స్కాలర్‌షిప్ ఇస్తుండటంతో ప్రైవేటు కళాశాలల్లో చేరేవారు. ప్రభుత్వం మంజూరు చేసే ఫీజుపైనే ఆధారపడి అనేక కాలేజీలు విద్యార్థులను చేర్చుకోగా, పోషకులకు సైతం ఉచిత విద్య అందడంతో ప్రైవేటు కాలేజీలను ఆశ్రయించేవారు. మూడు, నాలుగు సంవత్సరాలుగా ఈ పరిస్థితిలో మార్పు రాగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల వైపు తల్లిదండ్రుల దృష్టి మళ్లుతోంది. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్స్ సకాలంలో విడుదల చేయని కారణంగా ఫీజుల కోసం యాజమాన్యాలు విద్యార్థులను తీవ్ర ఒత్తిడి చేస్తున్నాయి. దీంతో ఉచితంగా విద్యను అందించే ప్రభుత్వ కళాశాల ల్లో చేరేందుకు విద్యార్థులు, పోషకులు మొగ్గు చూపుతున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా పదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థుల సంఖ్య గతంతో పోలిస్తే గణనీయంగా పెరిగింది. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, రెసిడెన్షియల్, మైనార్టీ, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మోడల్ స్కూళ్లతోపాటు ప్రైవేటు పాఠశాలలకు చెందిన పదో తరగతి విద్యార్థులు తొమ్మిది వేల పైచిలుకు మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో అధిక శాతం మంది 2026-27 సంవత్సరంలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించనున్నారు. విద్యార్థుల సంఖ్యకు సరిపడా ప్రభుత్వ కళాశాలలు లేనందున ప్రైవేటును ఆశ్రయించక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లావ్యాప్తంగా మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి, లక్షెట్టిపేట, ప్రాంతాల్లోనే అధిక శాతం కళాశాలలు ఉండగా మారుమూల మండలాలు, గ్రామాల విద్యార్థులు వ్యయప్రయాసలకు ఓర్చుకొని ఆయా ప్రాంతాలకు వెళ్లి విద్యను అభ్యసించాల్సి వస్తోంది. జిల్లాలోని భీమిని, తాండూరు, కోటపల్లి, వేమనపల్లి, నెన్నెల తదితర పాత మండలాల్లోనూ ఇప్పటి వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు లేకపోవడం విద్యార్థులకు శాపంగా మారింది. వీటికి తోడు కొత్తగా ఏర్పడ్డ మండలాలైన హాజీపూర్, నస్పూర్, భీమారం, కన్నెపల్లి మండలాల్లో కళాశాలలు ఎప్పుడు ఏర్పాటవుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. ఆయా మండలాల్లో ప్రభుత్వపరంగా జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఉండగా, ఆ ప్రక్రియ ప్రతిపాదనల దశలోనే ఉంది. ప్రతీ మండలానికి ఒక కాలేజీ చొప్పున ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఇంటర్ బోర్డు సంబంధిత అధికారుల నుంచి అవసరమైన ప్రతిపాదనలు కూడా తెప్పించుకుంది. అయితే వేసవి సెలవులు పూర్తయి, నూతన విద్యాసంవత్సరం కూడా ప్రారంభమైనా ఇప్పటి వరకు కళాశాలలు మంజూరు చేయకపోవడంతో విద్యార్థులకు అవస్థలు తప్పడంలేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ఈ విషయమై దృష్టి సారించి ఆయా మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఏర్పాటుకు కృషి చేయాల్సిన అవసరం ఉంది.

# ఘనంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవం

## - పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, జూన్ 29,( ప్రజాజ్యోతి ):**

కరుణ గల తల్లి... సిరి మా లచ్చుమ్మ తల్లీ... ప్రజలందరిని సుఖశాంతులతో కరుణించాలంటూ కరములు మోడ్చి వేడుకున్నాడు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ మహాలక్ష్మీ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమంలో అత్యంత భక్తిశ్రద్ధలతో వేడుకగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేలాదిగా తరలివచ్చిన భక్తులతో కలిసి ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు ఆలయాలు ప్రతీకలని అన్నారు. మానవుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించి, సక్రమమైన మార్గంలో ధర్మబద్ధంగా నడిచేందుకు దేవాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. శ్రీ మహాలక్ష్మి అమ్మవారి కటాక్షంతో ప్రజలందరూ ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వై చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు నూకల కవిత, బూడిద సైదులు, దేశిడిశేఖర్‌రెడ్డి,ఆలయకమిటీ సభ్యులు,ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



# అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్లను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్



**నార్కట్ పల్లి, జూన్ 29 ( ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 30 నెలలు గడుస్తున్న ఇంతవరకు రోడ్డు పనులు నత్త నడకన జరుగుతున్నాయని అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో సోమవారం టిఆర్ఎస్, బిజెపి, సిపిఐఎం, సిపిఐ, టిడిపి, బి ఆర్మీ, బి ఆర్ ఎస్, మాల మహానాడు ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన సొంత మండలంలో ఏ పని చేయకుండా కాలం కడుతున్నాడని, రెడ్డయ్య కంపెనీ నుండి లారీ యూనియన్ ఆఫీస్ వరకు ఉన్న రోడ్డుసైడు పక్క తవ్వి గుంతల మయం చేశారన్నారు. కామినేని జంక్షన్ నుండి సన్షైన్ కాలనీ వరకు రోడ్డును ఏర్పాటు చేయాలి అన్నారు. మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల సమయంలో రోడ్డు మధ్యలో కరెంటు స్తంభాలు వేసి లైట్లు ఏర్పాటు చేయలేదని, గత కొద్ది కాలంగా నల్గొండ చౌరస్తాలో ఎన్ని ప్రమాదాలు జరిగినప్పటికీ, ఈ సంవత్సరం ముగ్గురు మృతి చెందిన అధికారులు మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ప్రతినిత్యం ప్రజలు దుమ్ము దూళిత వ్యాపారస్తులు అనారోగ్యం పాలవుతున్న, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ రోడ్లపై తిరుగుతున్న వారికి కన పడటంలేదన్నారు ఈ రోడ్లు నిర్మాణం పూర్తి చేసే వరకు అన్ని పార్టీ నాయకులు, మరియు కుల సంఘాలు, స్థానిక వ్యాపారవర్తకులతోకలిసిధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మేడబోయిన శ్రీనివాస్ యాదవ్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వెంపటి శ్రీనివాస్, టిడిపి జిల్లా నాయకులు లింగాల యాదయ్య, భీమ్ ఆర్మీ జిల్లా కన్వీనర్ వడ్డేపల్లి నాగరాజు, టిఆర్ఎస్ కవిత చిరుమర్తి ఉపేందర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లే పరమేష్, మాజీ ఎంపిటిసి దుబ్బాక శ్రీధర్, కో ఆప్షన్ నెంబర్ వజిత్, ఎస్సీ సెల్ టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చిరుమర్తి సైదులు, పట్టణ సిపిఎం నాయకులు ఆమనగంటి ఐలయ్య, కొప్పు శ్రవణ్ కుమార్, జిల్లా మహిళా నాయకురాలు జాల యాదమ్మ, టిడిపి జిల్లా నాయకులు చింత లక్ష్మణ్, మండల నాయకులు బొబ్బలి మల్లేష్, బిజెపి నాయకులు పాలకుర్తి రమేష్, నోముల రాజు పాల్గొన్నారు.